ఎస్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ. 23-08-2024.

ఆంధ్రకేసరి కీ॥శే॥లు టంగుటూరి ప్రకాశం పంతులు గారి జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన నగర పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజశేఖర్ బాబు ఐ.పి.ఎస్ గారు

ఈ సందర్భం గా ఘనంగా నివాళులు అర్పించిన ఎస్. టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజశేఖర్ బాబు ఐ.పి.ఎస్ గారు మరియు ఇతర పోలీసు అధికారులు

స్వాతంత్ర్య సమర యోధునిగా, న్యాయవాదిగా, రాజకీయవేత్తగా, రచయితగా, సంపాదకీయునిగా, రాజనీతిజ్ఞునిగా రాణించిన విశేష ప్రతిభాశాలి,ఆంధ్ర రాష్ట్ర ప్రధమ ముఖ్యమంత్రి, ఆంధ్ర కేశరి కీ॥శే॥లు టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీసు కమిషనర్ గారి కార్యాలయంలో ఆగస్టు 23న ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో నిర్వహించిన ప్రకాశం పంతులుగారి జయంతి వేడుకులకు ముఖ్య అతిధిగాఎస్. టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజశేఖర్ బాబు ఐ.పి.ఎస్ గారు హాజరై, కీ॥శే॥లు టంగుటూరి ప్రకాశం పంతులు గారి చిత్ర పటానికి పూలమాల వేసి, పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి. రాజశేఖర్ బాబు ఐ.పి.ఎస్ గారు మాట్లాడుతూ...

స్వాతంత్ర్య ఉద్యమంలో సైమన్ కమీషను భారతీయులపై కాల్పులు జరపగా, వారికి ఎదురు నిలిచి తన గుండెలు చూపిన ధీరుడు, ధైర్యశాలి కీ.శే.లు టంగుటూరి ప్రకాశం పంతులు గారని, అప్పటి నుండి ప్రజలంతా ఆయన్ని 'ఆంధ్ర కేశరి'గా కీర్తించారన్నారు. కీ॥శే॥లు ప్రకాశం పంతులు గారు స్వాతంత్ర్య సమరయోధునిగా, న్యాయవాదిగా, రాజకీయవేత్తగా, రచయితగా, సంపాదకీయునిగా, రాజనీతిజ్ఞునిగా విశేషంగా రాణించి ఆంధ్ర రాష్ట్రానికి జాతీయ స్థాయిలో ఎనలేని కీర్తిని తీసుకువచ్చారన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రకాశం పంతులు గారు అందించిన సేవలుకు గుర్తుగా ఆయన స్వంత జిల్లా ఒంగోలును 1972లో ఆయన పేరుతో 'ప్రకాశం'గా నామకరణం చేసారన్నారు. పేద కుటుంబంలో పుట్టిన ప్రకాశం పంతులు గారు, ఎంతో కష్టపడి, వారాల అబ్బాయిగా ఉన్నత చదువులు చదివి, స్వశక్తితో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగారని అన్నారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ గారితో పాటుగా డి.సి.పి శ్రీ గౌతమి షాలి ఐ.పి.ఎస్ గారు. స్పెషల్ బ్రాంచ్ ఎ.సి.పి శ్రీ కె.వి.వి.ఎస్.వి.ప్రసాద్ గారు పోలీసు అధికారులు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు